
యూనిట్ 1

# ౨. బాలభీముడు

**చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి**



★ చిత్రంలో ఎవరెవరు ఉన్నారు? ఎక్కడ ఉన్నారు?

★ చిత్రంలో పిల్లలు ఏం చేస్తున్నారు? పెద్దలు ఏం చేస్తున్నారు?

★ చిత్రంలోని పోటీలో ఎవరు గెలవవచ్చు? ఎందుకో చెప్పండి?

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.


★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

ఒకనాడు కుంతీదేవి తన కొడుకును భుజంమీదికి ఎత్తుకొని పూలతోటలోకి వెళ్ళింది. నడుస్తూ ఉంటే కాలి కొక రాయి తగిలింది. ఆమె అడుగు తడబడింది. చేతుల పట్టు తప్పింది. పిల్లవాడు కిందపడ్డాడు. “అయ్యో!” అని కుంతీదేవి బిగ్గరగా అరిచింది. రాజమందిరంలోనివాళ్ళందరూ పరుగెత్తుతూ వచ్చారు. “ అయ్యో ... నా చిట్టితండ్రి కేమయిందో !” అంటూ కుంతీదేవి కంగారుపడుతూంది. బాలుణ్ణి కుంతీదేవి దుఃఖంతో ఆత్రుతగా ఎత్తుకుంది. కుంతీదేవి చేతుల్లోనుంచి మరోసారి జారి ఆ బాలుడు అక్కడే ఉన్న పెద్ద బండపైన పడ్డాడు. ఆశ్చర్యం! ఆ బాలుడికి ఏమీ కాలేదు. బాలుడు పడ్డ బండ మాత్రం పగిలి ముక్కలైంది. బాలుడు మాత్రం హాయిగా నవ్వుతూ ఉన్నాడు. అది చూసి అందరూ ఆశ్చర్యపోయారు. తల్లి కుంతీదేవి ఆ బాలుణ్ణి ఎంతో మురిపెంతో ముద్దాడింది. ఆ బాలుడే మన బాలభీముడు.

“బండను పగలగొట్టిన ఈ బాలుడు సామాన్యుడు కాదమ్మా;” అంటూ చుట్టుపక్కలవాళ్ళు ముక్కున వేలు వేసుకున్నారు. పెద్దవాడైతే కొండల్నే పిండిచేసే ఘనుడౌతాడని పొగిడారు. తండ్రి పాండురాజుకు ఈ విషయం తెలిసింది. బాలభీముడి బలాన్ని చూసి మురిసిపోయాడు.

పాండురాజుకు గల ఐదుగురు కుమారులలో భీముడు రెండోవాడు. భీముని అన్న ధర్మరాజు. అర్జునుడు, నకులుడు, సహదేవుడు భీముని తమ్ముళ్ళు. ఈ ఐదుగురినీ పంచపాండవులంటారు. పాండురాజు అన్నయ్య ధృతరాష్ట్రుడు. ఆయన హస్తినాపురానికి రాజు. ధృతరాష్ట్రుడికి నూరుగురు కుమారులు. వీరినే కౌరవులు అంటారు. కౌరవులలో పెద్దవాడు దుర్యోధనుడు.

బాల్యంలో కౌరవులు, పాండవులు కలిసి చదువుకునేవారు. ఆడుకునేవారు. భీముడు ఆటల్లో కౌరవులందరినీ ఓడించేవాడు. ఆటల్లో బాగా అలసిపోయి ఆకలి ఆకలి అంటూ మళ్ళీ మళ్ళీ ఇంటికి వెళ్ళేవాడు. ఇంట్లో ఉన్న పదార్థాలను భీముడు కడుపునిండా తినేవాడు. మళ్ళీ చదువుకు, ఆటలకు పోయేవాడు.



© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina20 20 28-08-2012 13:33:01

ఒకసారి కౌరవులందరూ చెట్టెక్కి పండ్లు కోసుకుంటున్నారు. అదే చెట్టు ఎక్కుతున్న భీముణ్ణి కౌరవులు అడ్డుకున్నారు. భీముడికి కోపంవచ్చింది. చెట్టు మొదలు పట్టుకొని గట్టిగా ఊపాడు. చెట్టుమీద ఉన్న కౌరవబాలలు పండ్లలాగా కిందరాలిపడ్డారు. వాళ్ళు భీముని బలానికి ఆశ్చర్యపోయారు. కోపంతో భీమునిమీద తిరగబడ్డారు. అయినా భీముడు భయపడలేదు. భీముడు వారందరినీ చితకబాదాడు. రోషంతో కౌరవులందరూ అక్కడి నుంచి వెళ్ళిపోయారు. భీముడిపైన ద్వేషం పెంచుకున్నారు. ఎలాగైనా భీముణ్ణి ఓడించాలని అనుకున్నారు. కౌరవులలో పెద్దవాడైన దుర్యోధనుడు భీమునిమీద చాలా కోపం పెంచుకున్నాడు.

ఒకనాడు భీముడు ఒంటరిగా ఉండడం దుర్యోధనుడు చూశాడు. దురాలోచనతో అతనికి విషాహారం తినిపించాడు. భీముడు స్పృహ కోల్పోయాడు. కౌరవులు అందరూ తాళ్ళతో భీముణ్ణి బంధించారు. ఎత్తుకెళ్ళి నదిలో పడవేయాలనుకున్నారు. కానీ అందరూ కలిసి కూడా భీముణ్ణి ఎత్తలేకపోయారు. భీముణ్ణి దొర్లించుకుంటూ వెళ్ళారు. నదిలోకి తోశారు. నదిలోని విషసర్పాలు భీముణ్ణి కాటు వేశాయి. ఆ విషంవల్లకూడా అతనికెటువంటి అపాయం కలగలేదు. కొంతసేపటికి భీముడికి తెలివి వచ్చింది. కట్లు తెంపుకొని బయటకు వచ్చి ఇంటికి వెళ్ళాడు.

ఒకరోజు గురువు ద్రోణాచార్యులవారు కౌరవ పాండవులకు బలపరీక్ష పెట్టారు. అందులో దుర్యోధనుడికి, భీమునికి మధ్య గదాయుద్ధం జరిగింది. దాంట్లోకూడా భీముడే గెలిచాడు. భీముడు ఈ విషయాన్ని ఆనందంతో తల్లికి చెప్పాడు. తల్లి, "నాయనా! నీ బలాన్ని ఇతరులకు మేలు చేసేందుకు ఉపయోగించు," అని హితవు చెప్పింది. " అలాగేనమ్మా, నేను పెద్దయ్యాక నా బలంతో చెడ్డవాళ్ళను శిక్షిస్తాను, మంచి వాళ్ళను రక్షిస్తాను" అన్నాడు భీముడు.



© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina21 21
28-08-2012 13:33:01

## ఇవి చేయండి

### I వినండి - ఆలోచించి చెప్పండి



(అ) పాఠంలో ఉన్న చిత్రం చూడండి, చిత్రంలో ఎవరెవరు ఉన్నారు? ఏం చేస్తున్నారో చెప్పండి.

(ఆ) కథలో ఎవరిని గురించి చెప్పారు? ఏమి చెప్పారు?

(ఇ) 'అయ్యో!' అని కుంతీదేవి ఎందుకు అరిచింది. 'అయ్యో!' అని ఇంకా ఎప్పుడెప్పుడు అంటారు?

(ఈ) కౌరవులు భీమునికి ఎలాంటి ఇబ్బందులు కలిగించారు? వాటిని భీముడు ఎలా ఎదుర్కొన్నాడు?

### II ధారాళంగా చదవండి - అర్థంచేసుకొని చెప్పండి. రాయండి



(అ) కింది పదాలు చదవండి. ఈ పదాలను పాఠంలో గుర్తించి '◯' చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| బండ | భీముడు | రాజమందిరం | కుంతీదేవి |
| పాండవులు | కౌరవులు | దుఃఖం | ద్రోణాచార్యులు |
| ధృతరాష్ట్రుడు | హస్తినాపురం | విషసర్పాలు | గదాయుద్ధం |

(ఆ) "బండను పగలగొట్టిన ఈ బాలుడు సామాన్యుడు కాదమ్మా" అని ఎవరు అన్నారు. దీని అర్థం ఏమిటి? పాఠం చదవండి. చెప్పండి.

(ఇ) పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి. రాయండి.

1. భీముడు ఎవరి కుమారుడు?
2. పాండురాజు అన్న ఎవరు? అతను ఏ రాజ్యానికి రాజు?
3. కౌరవులు ఎవరి కుమారులు? వారు ఎంతమంది?
4. పాండవులు ఎవరు? వారి పేర్లు చెప్పండి. రాయండి.



### III ఆలోచించి రాయండి



(అ) బాలభీముణ్ణి గురించి సొంతమాటల్లో రాయండి.

(ఆ) కౌరవులు భీముణ్ణి నదిలో ఎందుకు పడవేయాలనుకున్నారు?

(ఇ) భీముడంత బలం నీకే ఉంటే ఏయే మంచి పనులు చేస్తావు?

©SCERT not to be republished






3rd Telugu FL initial pages fina22 22 28-08-2012 13:33:01

## IV పదజాలం




**(అ) కింది చిత్రాలను చూసి వాటికి సంబంధించిన పదాలు రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| 1. |  | పలక |  | పలకలు |
| 2. |  | ________ |  | ________ |
| 3. |  | ________ |  | ________ |
| 4. |  | ________ |  | ________ |
| 5. |  | ________ |  | ________ |

పై చిత్రాలపేర్లు రాశారు కదా! వాటిలో ఒక వస్తువు పేరును తెలిపే పదాన్ని **"ఏకవచనం"** అంటారు.

ఒకటి కంటే ఎక్కువ వస్తువులను తెలిపే పదాన్ని **"బహువచనం"** అంటారు.

ఏక వచనం బహువచనంగా మారినప్పుడు, పదంలో ఏమి మార్పు జరిగిందో చెప్పండి.



**(ఆ) భీముడికి ఇష్టమైన వంటకాలు గళ్ళలోని అక్షరాలలో దాగి ఉన్నాయి. వాటిని గుర్తించి రాయండి.** ఉదా :- లడ్డు

| | | | | | |
|---|---|---|---|---|---|
| పు | ల | డ్డు | హ | బొ | క |
| లి | జి | ప | ల్వా | బ్బ | జ్జి |
| పెూ | లే | కో | వా | ట్లు | కా |
| ర | బి | డి | వ | డ | యి |
| బూ | రె | లు | పా | య | సం |
| చ | క్కె | ర | పొం | గ | లి |

________ ________

________ ________

________ ________

________ ________

________ ________

________ ________

________ ________

© SCERT Not to be republished



3rd Telugu FL initial pages fina23 23 28-08-2012 13:33:01

## V సృజనాత్మకత



(అ) చిత్రం చూడండి. బాలభీముడు, పిల్లలు ఏం మాట్లాడుకుంటున్నారో ఊహించి హాస్యసంభాషణ ఒకటి రాయండి.



## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు



(అ) భీముడు మంచిపనులు చేసినందుకు తల్లి మెచ్చుకుంది కదా! ఇలాగే మీరు ఏయే మంచిపనులు చేస్తే మీ అమ్మ మెచ్చుకుంటుందో రాయండి.

(ఆ) భీముడు పెద్దయాక ఏమేమి చేశాడో తెలుసుకొని చెప్పండి.

## VII భాషను గురించి తెలుసుకుందాం



(అ) కింది పదాలను స్పష్టంగా పలకండి.

| | | |
|---|---|---|
| కలం | - | శంఖం |
| గంట | - | ఘటం |
| చలం | - | పింఛం |
| జలం | - | ఝషం |
| కటకం | - | కంఠం |
| డమరు | - | ఢంకా |




© SCERT ... not to be republished



3rd Telugu FL initial pages fina24 24 28-08-2012 13:33:01

| | | |
|---|---|---|
| తబల | - | కథ |
| దయ | - | ధర |
| పలక | - | ఫలం |
| బండ | - | భజన |




క ఖ
గ ఘ
చ ఛ
జ ఝ
ట ఠ
డ ఢ
త థ
ద ధ
ప ఫ
బ భ

**(అ) పై పదాలలో గీత గీసిన అక్షరాలను పలకడంలో తేడాను చెప్పండి.**

"క, గ, జ, ట, త, ద, డ, ప, బ" వంటి అక్షరాలను తేలికగా పలుకుతాం. ఇలా తేలికగా పలికే అక్షరాలను **'అల్పప్రాణాక్షరాలు'** అంటారు.

"ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ,థ, ధ, ఫ, భ" వంటి అక్షరాలను ఒత్తి పలుకుతాం. ఇలా పలికే వాటిని **'మహాప్రాణాక్షరాలు'** అంటారు.

**(ఇ) ఒకటో పాఠం, రెండో పాఠం చదవండి. మహాప్రాణాక్షరాలు గల పదాలను గుర్తించి రాయండి.**

| | |
|---|---|
| | |

© SCERT
not to be republished



## నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | కథను ధారాళంగా చదవగలను. | ఔను / కాదు |
| 3. | భీముణ్ణి గురించి సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | చిత్రాన్ని గురించి సంభాషణ రాయగలను. | ఔను / కాదు |

**విద్య, శరీరపాటవం, మంచి వాక్కు, శుభ్రమైన దుస్తులు, మంచి నడవడిక**
**ఈ ఐదూ ఉన్నవారిని అందరూ గౌరవిస్తారు**



3rd Telugu FL initial pages fina25 25 28-08-2012 13:33:01

యూనిట్ 1

# సీసాభూతం

చదువు - ఆనందించు



రజని, గోపి తోటలో బంతాట ఆడుతున్నారు. బంతి ముళ్ళకంపలో పడింది. రజని, గోపి ఆ బంతికోసం వెళ్ళారు. బంతి కనిపించింది. బంతిపక్కనే అందమైన సీసా ఉంది. "అరే, సీసా భలే అందంగా ఉంది", అని బంతితో పాటు సీసా కూడా తీసుకున్నారు.

"సీసాలో ఏముందో చూద్దామా!" అని అడిగాడు గోపి. "సరే మూత తియ్", అంది రజని. మూత తీశాడు గోపి. అంతే భగభగమని నల్లని పొగలు..... భయంకరమైన నవ్వు.....భయంకరమైన ఆకారంతో పెద్ద భూతం సీసాలోనుంచి బయటికి వచ్చింది. "ఆకలి..... ఆకలి..... మీ ఇద్దరినీ తింటాను," అని అన్నది.

రజని, గోపీలకు భయంవేసింది. రజని, "భయం వద్దు గోపీ! నిన్న టీచర్ చెప్పిందికదా! ఆపదలు వచ్చినప్పుడు భయపడవద్దని. అందుకే భూతాన్ని మాటల్లోకి దించుదాం," అన్నది.

"ఓయీ భూతమా! నీకు ఆకలి అయితే మా ఇద్దరినీ తినేసెయ్ కానీ, మా ఇద్దరినీ తెలివిలేని భూతం తినడం బాధగా ఉంది," అని అంది.

"ఏమిటీ! నేను తెలివిలేని దాన్నా?" అంది భూతం.

"అయితే నేను అడిగే పొడుపు కథలను విప్పితే నీవు తెలివిగలదానివి అని మేం ఒప్పుకొంటాం. విప్పకపోతే ఇద్దర్నీ తినకుండా విడిచిపెట్టాలి," అని అన్నది రజని.

భూతం సరేనంది.

రజని ఇలా అడిగింది.

**"రాజావారి తోటలో రోజాపూలు... చూసేవారే కాని కోసేవారులేరు....."**

భూతం ఎంత ఆలోచించినా సమాధానం దొరకలేదు. రజని మరో పొడుపుకథ అడిగింది

**"గోడమీద బొమ్మ - గొలుసుల బొమ్మ - వచ్చే పోయేవారికి - వడ్డించు బొమ్మ."**

భూతం మళ్ళీ బుర్ర గోక్కుంది. సమాధానం దొరకలేదు.

"సరే అయితే విను", అంటూ మూడో పొడుపుకథ అడిగింది.

**"మా అమ్మ చీరను మడవలేరు,"** అని చెప్పి చూసేసరికి భూతం బుర్ర గోక్కుంటూ పరిగెడుతూ కనిపించింది. రజని, గోపి సంతోషంగా తోటలో నుంచి ఇంటిదారి పట్టారు.

"ఇంతకీ ఆ పొడుపుకథలను విప్పి చెప్పవా రజనీ!" అని అడిగాడు గోపీ.

రజని ఏం చెప్పిందో! ఊహించండి.



© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina26 26 28-08-2012 13:33:01